ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 05 నవంబరు , 2026 | పేజీలు : 7

స్టార్ క్రికెట్ టోరమెంట్ ప్రారంభం



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: జిల్లా కేంద్రంలోని ఎన్‌జి కళాశాలలో ఉమ్మడి జిల్లా స్థాయి మార్నింగ్ స్టార్ క్రికెట్ టీం ఆధ్వర్యంలో సీజన్ 1 క్రికెట్ టోర్నమెంట్‌ను బుధ వారం నల్గొండ మాజీ జడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులలో ఉత్సాహం నింపారు. క్రీడలు శారీ రక,మానసిక దృఢత్వాన్ని పెంచుతాయని, యువత క్రీడల వైపు మళ్లాలని సూచించారు. మాజీ మార్కెట్ కమిటీ వైర్మన్ జూకూరి రమేష్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కత్తుల కోటి,కార్పొరేటర్లు మామిడి కార్తీక్,ఆలకుంట్ల నాగ రాజు,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగ రాజు,టోర్నమెంట్ నిర్వాహకులు సోలిపురం సతీష్ రెడ్డి పాల్గొన్నారు.



బీర సాగుతో రూ.2.40లక్షల లాభం

కరువును సైతం లెక్కచేయని రైతు
డ్రిప్, మల్చింగ్, ట్రెల్లిస్ విధానాలతో ఆదర్శసాగు

ప్రజాపక్షం/తుంగతుర్తి : నీటి ఎద్దడి.. వాతావరణ మార్పులు.. అనిశ్చిత వర్షాలు.. ఇవేవీ ఆ రైతును భూమి తల్లి నుంచి వెనక్కి తగ్గించలేకపోయాయి. సాంప్రదాయ పంటలకు భిన్నంగా ఆలోచించి బీర సాగుతో మంచి లాభాలు సాధిస్తున్నాడు. ఆధునిక సా గు పద్ధతులను అందిపుచ్చుకుని తోటి రైతులకు ఆద ర్శంగా నిలుస్తున్నాడు తుంగతుర్తి మండల రావులపల్లి ఎక్స్ రోడ్డుకు చెందిన గుగులోత్ భాస్కర్. భాస్కర్ తన కున్న 1.50ఎకరాల్లో బీర పంట సాగు చేస్తున్నాడు. నీటి వృథాను అరికట్టేందుకు డ్రిప్ ఇరిగేషన్, నేలలో తేమను కాపాడేందుకు మల్చింగ్, తీగల పెరుగుద లకు ట్రెల్లిస్ విధానాన్ని అమలు చేస్తున్నాడు. ఈ పద్ధ తులతో తక్కువ నీటితోనే పంటను సమర్థంగా సాగు చేస్తున్నాడు. కలుపు సమస్య తగ్గడంతోపాటు పంట నిర్వహణ, కాయల కోత కూడా సులువుగా మారింది.

20 టన్నుల దిగుబడి... ఆధునిక పద్ధతులతో సాగు చేసిన రైతు ఇప్పటి వరకు 20 టన్నుల బీర దిగుబడి సాధించాడు. పంట విక్రయాల ద్వారా రూ.4లక్షల ఆదాయం పొందగా, సాగుకు రూ.1.60 లక్షలు ఖర్చు య్యాయి. అన్ని ఖర్చులు పోను ఇప్పటి వరకు రూ.2.40లక్షల నికర లాభం వచ్చినట్లు తెలిపాడు. పంట దిగుబడి, మార్కెట్ పరిస్థితులను బట్టి మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

సొంత వాహనంలో మార్కెట్‌కు.. పంట సాగుతోనే సరిపెట్టుకోకుండా మార్కెటింగ్‌లోనూ రైతు ప్రత్యేకత చాటుతున్నాడు. బీరకాయలను తన సొంత వాహ నంలో వరంగల్ మార్కెట్‌కు తీసుకెళ్లి విక్రయిస్తు న్నాడు. దీంతో మధ్యవర్తులపై ఆధారపడకుండా పంటకు తగిన ధర పొందడంతోపాటు రవాణా ఖర్చు లను కూడా తగ్గించుకుంటున్నాడు.

కూరగాయల సాగుతో నిత్యం ఆదాయం... వరి సాగుతో పోలిస్తే కూరగాయల సాగు ద్వారా తరచూ ఆదాయం పొందే అవకాశం ఉంటుందని ఆయన చెబుతున్నాడు. డ్రిప్, మల్చింగ్, ట్రెల్లిస్ పద్ధతులను పాటిస్తే నీటి కొరత ఉన్న పరిస్థితుల్లోనూ మంచి ఫలి తాలు సాధించవచ్చని అంటున్నాడు. పంటల మార్పిడి, నీటి పొదుపు పద్ధతులను రైతులు అలవర్చు కోవాలని సూచిస్తున్నాడు.

ఉద్యాన శాఖ అధికారుల సూచన... నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ పంటల వైవిధ్యీక రణ చేపట్టాలని సూర్యాపేట జిల్లా ఉద్యానశాఖ అధి కారులు సూచిస్తున్నారు. బిందు సేద్యం, మల్చింగ్ వంటి ఆధునిక పద్ధతులతో సాగు ఖర్చులు తగ్గించు కుని, స్థిరమైన ఆదాయం పొందవచ్చని స్పష్టం చేస్తు న్నారు.

పచ్చని పంట పొలాల్లోకి విషతుల్య రసాయన వ్యర్థాలు

చింతపల్లి గేట్ వద్ద వరద కాలువలో వ్యర్థాల విడుదలపై ఆందోళన
బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: శ్యామల నాగసేన రెడ్డి డిమాండ్



ప్రజాపక్షం/నందికొండ : పచ్చని పంట పొలాల మధ్య ప్రవహి స్తున్న వరద కాలువలో విషతుల్య రసాయన వ్యర్థాలను అక్ర మంగా విడుదల చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు శ్యామల నాగసేన రెడ్డి డిమాండ్ చేశారు. రసాయన వ్యర్థాలు విడుదల చేసిన ప్రాం తాన్ని పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు శ్యామల నాగసేన రెడ్డి,అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య పరిశీలిం చారు.ఈ సందర్భంగా నాగసేన రెడ్డి మాట్లాడుతూ పెద్దవూర మండల పరిధిలోని ఏఎంఆర్ఎస్ఎల్బీసీ నుంచి వచ్చే 11,12 కిలోమీటర్ల వరద కాలువ చింతపల్లి గేట్ వద్ద ఇతర ప్రాంతాల్లోని రసాయన పరిశ్రమల వ్యర్థాలను ట్యాంకర్‌ల ద్వార తీసుకొచ్చి కాలువలో వదులుతున్నట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రని తెలిపారు. స్థానికంగా రసాయన పరిశ్రమలు లేకపోయినా ఇతర ప్రాంతాల నుంచి వ్యర్థాలను తీసుకొచ్చి వరద కాలువలో విడుదల చేయడం పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించే చర్య అని అన్నారు.ప్రజల ప్రాణాలు, రైతుల పంటలు, ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం అవసరమైతే జాతీయ భద్రతా చట్టం సహా వర్తించే కఠిన చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాలుష్య నియంత్రణ మండలి,సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి వ్యర్థాల విడుదలను తక్షణమే అరికట్టాలని,బాధ్యు లపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విద్యా భోదనపై ప్రత్యేక దృష్టి

ఆకుపాముల జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్‌తేజస్ నంద్ లాల్ పవార్
ఇంకుడు గుంతలు, టాయిలెట్లు, కిచెన్ పరిశీలన
10 తరగతి విద్యార్థులతో మాట్లాడి చదువుపై ఆరా

ప్రజాపక్షం/మునగాల: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయలు, పారి శుద్ధ్య, విద్యాబోధన ప్రమాణాలు మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్ సూచించారు. బుధవారం ఆకుపాముల గ్రామంలోని జడ్పి ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన ఇంకుడు గుంతలు, టాయిలెట్లు, వంటగదిని పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. వా రి చదువు, విద్యా ప్రమాణాలు, పరీక్షల సన్నద్ధతపై వివరాలు అడిగి తెలుసుకు న్నారు. విద్యార్థుల చదువు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. వంటగదిని కూడా సందర్శించి మధ్యాహ్న భోజనం తయారి నిర్వహణను పరిశీలించారు. పాఠశా లలోని సమస్యలు, అవసరమైన సదుపాయాలపై ఉపాధ్యాయులను అడిగి తెలు సుకున్నారు. పాఠశాలల్లో నిర్వహిస్తున్న తనిఖీల్లో భాగంగా ఫైనల్ ఇన్‌స్పెక్షన్ బృందంతో కలెక్టర్ సమావేశమై పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయుల బోధన పద్ధతులు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, లెర్నింగ్ ఆవుట్‌కట్స్ ఆధారంగా పాఠాలు బోధిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించాలని సూచించారు. టీచింగ్ లెర్నింగ్ మెటిరీయల్ వినియోగం, లెసన్ ప్లాన్, ఇయర్ ప్లాన్, టీచింగ్ డైరీల నిర్వహణను తనిఖీ చేయాలని తెలిపారు. వర్క్‌షీట్ల ద్వారా విద్యార్థులకు అనంతరం అభ్యాసం కల్పించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థు లతో నిత్యం మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకోవాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో స్టాప్‌రూమ్ పై కప్పు శిధిలావస్థకు చేరి స్లాబ్ దెబ్బతిన్న విషయాన్ని ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యపై ఇప్పటికే ఎంపిడి వోకు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో మౌళిక సదుపాయల కల్పనతో పాటు నాణ్యమైన విద్య అందించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సర్పంచ్, మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.





ఉచిత అన్నప్రసాద వితరణ

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణం లోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయాన్ని శాసనస భ్యులు బత్తుల లక్ష్మారెడ్డి దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి పూజా కార్యక్రమా లలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకుని నవంబర్ 11వ తేదీ నుంచి మిర్యాలగూడ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే సంప్రదాయాన్ని కొనసా గిస్తూ ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

ఆరుతడి పంటలు సాగు చేయాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: యాసంగి సీజన్‌లో రైతులు వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి ఎం.రుషేంద్రమణి సూచించారు. బుధవారం మిర్యా లగూడ మండలంలోని లక్ష్మీ పురం గ్రామంలో వ్యవ సాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రూపావతి పార్వతి, అవుల హనుమంత రెడ్డి, అవుల దేవేందర్ రెడ్డి, సర్పంచ్ అవుల మల్లారెడ్డి, ఉప సర్పంచ్ మట్టపల్లి సైదులు, అవుల బక్కారెడ్డి, గ్రామానికి చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హిప్నాసిస్ అవార్డు ప్రదానం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌కు చెందిన ప్రముఖ విద్యా వేత్త డా. ఆదె సత్యనారాయణ ప్రతిష్టాత్మక నేషనల్ హిప్నాసిస్ అవార్డ్స్ 2026 పురస్కారాన్ని అందుకు న్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరి యంలో గల భాస్కర ఆడిటోరియంలో మైండ్ సపోర్ట్ హిప్నాసిస్ అండ్ కౌన్సిలింగ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. విద్యారంగంలో 20 సంవత్సరాలకు పైగా విశేష సేవలందిస్తూ, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు, పోటీ పరీక్షల అభ్యర్థుల్లో ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనా విధానం, మానసిక అవగా హన పెంపొందించేందుకు చేస్తున్న కృషికి గానూ ఎక్సలెన్స్ ఇన్ హిప్నోథెరపీ విభాగంలో ఈ జాతీయ అవార్డు లభించింది. శ్రీనివాస్ నగర్ వాసికి జాతీయ స్థాయి పురస్కారం లభించడం పట్ల స్థానిక ప్రజలు, అధ్యాపకులు, వివిధ రంగాల ప్రముఖులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



జిపిఓల సమస్యలను పరిష్కరించాలని వినతి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: గ్రామ పాలన అధికా రులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డికి మిర్యాలగూడ డివిజన్ గ్రామ పాలన అధికారుల సంఘం ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో నల్లగొండ జిల్లా గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రంగరాజు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యేను కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇతర నియోజకవర్గాల్లో పనిచేస్తున్న అధికారు లను వారి సొంత నియోజకవర్గాలకు బదిలీ చేయా లని కోరారు. రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే వేగంగా జరుగుతున్నందున క్షేత్రస్థాయిలో సమగ్ర సమాచార సేకరణ కోసం వీఆర్‌ఏ వ్యవస్థను తిరిగి పునరుద్ధరిం చాలని విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ డివిజన్‌లో గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ భవన నిర్మాణా నికి స్థలం, నిధులు కేటాయించాలని కోరారు. జనాభా ప్రాతిపదికన అర్బన్ ప్రాంతాలతో పాటు ఖాళీగా ఉన్న జీపీఓ పోస్టులను వెంటనే భర్తీ చేయా లని ప్రతిపాదించారు.అధికారుల సమస్యలను విన్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్టేట్ బాడీ కమిటీ మెంబర్లు దాసరి పీరయ్య, రవి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు రంగరాజు శ్రీనివా సులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ నజీర్, జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు భద్రంరాజు నీరజ, ఉపాధ్య క్షులు ఈద శ్రీనివాస్, మిర్యాలగూడ మండల అధ్య క్షులు పగిడిపాటి నవీన్ కుమార్, వేములపల్లి మండల అధ్యక్షులు ఉబ్బని యాదగిరి, మాడుగుల పల్లి మండలానికి చెందిన ఇంద్రపల్లి ప్రశాంత్, జిపి ఓలు కోరే సైదులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులకు బంగారు పతకాలు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఖమ్మం పట్టణంలోని వర్తక సంఘ భవనంలో సుమన్ షోటో ఖాన్ కరాటే అంతర్జాతీయ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 32వ జాతీయ కరాటే పోటీలలో స్థానిక హౌసింగ్ బోర్డులోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. బుధవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కటాస్ విభాగంలో పాల్గొని బంగారు పతకాలు సాధించిన 8వ తరగతి విద్యార్థి నులు కె.ముకుంద లక్ష్మి , డి. వీణ, 6వ తరగతి చదు వుతున్న పి. సాత్విక్, 4వ తరగతి విద్యార్థి గార్లపాటి మోక్ష, 3వ తరగతి చదువుతున్న జే. హాసిని ప్రియ లను పాఠశాల ప్రిన్సిపాల్ కె.కె. జయరాజన్ ప్రత్యే కంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జిన్సీ జయరాజన్, హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్, ఐఐటీ విభాగాధిపతి వై.ప్రసాద్, ప్రైమరీ ఇన్ ఛార్జ్ రాధిక, పాఠశాల ఆఫీస్ ఇన్ ఛార్జ్ రేపాల రవి కుమార్, అదనపు పి.ఇ.టి. నీలం రమేష్, పాఠ శాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లావుడి తండా గ్రామ శాఖ అధ్యక్షుడిగా మోహన్‌నాయక్



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఎన్నిక మండల అధ్య క్షుడు గుండు నరేందర్ గౌడ్‌మిర్యాలగూడ, నవంబర్ 4: మిర్యాలగూడ మండలంలోని లావుడి తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా మోహన్ నాయక్ ఎన్నికైనట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండు నరేందర్‌గౌడ్ తెలిపారు. బుధ వారం లావుడి తండాలో నిర్వహించిన కార్యక్రమం లో నూతన అధ్యక్షుడు మోహన్ నాయక్‌కు నియా మక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మిర్యాల గూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మిరెడ్డి, మండల అధ్యక్షుడు గుండు నరేందర్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మం డల అధ్యక్షుడు కాకునూరు బసవయ్య గౌడ్, సీనియర్ నాయకులు రాగిరెడ్డి జగ్గారెడ్డి, శంకర్ రెడ్డి, సర్పం చులు చిలక మురళి యాదవ్, జోసెఫ్, వల్దాస్ సురేష్, నాయకులు మంద సైదులు, కోటేష్ నాయక్, కృష్ణ నాయక్, సైదులు, ఎస్కే జిందా, శ్రీహరి, నూతన కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి పాలనతో ప్రజలకు ఇబ్బందులు



ప్రజాపక్షం/నేరేడుచర్ల: ఇన్‌ఛార్జిల పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే పూర్తిస్థాయి అధికారులను నియమించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దూళిపాళ ధనుంజయనా యుడు ప్రజాప్రతినిధులను, జిల్లా అధికారులను కోరారు. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాల యాల్లో పూర్తిస్థాయి అధికారులు లేక ఇన్‌ఛార్జి వ్యవస్థ కొనసాగడాన్ని నిరసిస్తూ బుధవారం ఎ ంపిడివో కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరేడుచర్ల ఎంపిడివో పదవి విరమణ చేసి చాలకాలం గడుస్తున్నా , ఇప్పటికే పూర్తిస్థాయి అధికారి నియామకం చేపట్టకపోవడం విచారకరమ న్నారు. ఉపాధి హామీ పథకంతో పాటు గ్రామ పంచా యతీల పరిధిలో అభివృద్ధి పరిపాలన కార్యక్రమా లను నిరంతరం పర్యవేక్షించాల్సిన బాధ్యత ఎంపిడి వోపై ఉంటుందన్నారు. ఇన్‌ఛార్జి అధికారితో అన్ని విధులు సమర్థవంతంగా నిర్వహించడం కష్టమని పేర్కొన్నారు. ప్రజలకు 24 గంటల వైద్య సేవలు అందించాల్సిన ప్రాథమిక కేంద్రంలో ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. చిలకరాజు శ్రీను, కొమర్రాజు వెంకట్, ముత్యాల భాస్కర్, పరికె భరత్, బత్తిని శ్రీనివాసగౌడ్, గండు నర్సయ్య, బండి శ్రీనివాస్, ఎస్‌కె సైదా, ఖాసీం, ఎస్‌కె సయ్యద్‌పాషా పాల్గొన్నారు.



నూతన గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ మండలం జాలుబాయి తండా గ్రామపంచాయతీలో నూతన గ్రామపంచాయతీ కార్యా లయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. బుధవారం నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనస భ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కొబ్బరికాయ కొట్టి నూతన భవన నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృ ద్ధికి, గ్రామపంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధా న్యతనిస్తోందని తెలిపారు. స్థానిక ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు, ప్రభుత్వ సేవలను వేగవంతంగా చేరవేసేందుకు నూతనంగా నిర్మించే గ్రామపంచాయతీ కార్యాలయ భవనం ఎంత గానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇఎస్ఐ డిస్పెన్సరీ తాళం తెరిపించి వైద్యాన్ని పునరుద్ధరించాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణంలో భవన అద్దె చెల్లించలేదనే కారణంతో ఓనరు ఈఎస్ఐ డిస్పెన్సరీకి తాళం వేయ డంతో రోగులు తీవ్ర తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మిర్యా లగూడ ఆటో డ్రైవర్ అండ్ వర్కర్స్ యూనియన్, ఈఎస్ఐ కార్డ్ హోల్డర్స్ ప్రెసిడెంట్ మొహమ్మద్ నాజర్ అలీ మిర్జా తెలిపారు. బుధ వారం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ 200 నుంచి 300 మంది దాకా రోగులు రోజువారీ వైద్య పరీక్షలు, మందుల కోసం సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి వెళ్తుంటారని, అత్యవసర చికిత్స అవసరమైన బాధితులు డిస్పెన్సరీలోని డాక్టర్లను సంప్రదించి రిఫ రల్ పత్రాలు రాయించుకుని హైదరాబాద్‌లోని ఈఎస్ఐ హాస్పిట ళ్లకు వెళ్తుంటారని చెప్పారు. అయితే గత సంవత్సరం కాలంగా భవన అద్దె పెండింగ్‌లో ఉందనే కారణంతో యజమాని డిస్పెన్సరీకి తాళం వేయడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన పేషెంట్లు వైద్యం అందక తీవ్ర నిరాశతో వెనుదిరిగి వెళ్తున్నారని వెల్లడించారు. నిత్యవసర రోజువారీ మందులు అవసరమైన తీవ్ర అనారోగ్య బాధి తులు, రిఫరల్ లేఖల కోసం వచ్చిన రోగులు ఇబ్బందులు పడుతు న్నారని తెలిపారు.

హుజూర్‌నగర్ అడ్డాలపై పోలీసుల ఆంక్షలు

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: ఆటో అడ్డాలపై పోలీసులు ఆంక్షలు విధించారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణ ఎస్ఐ నరేష్ వివిధ అడ్డాలకు చెందిన ఆటో డ్రైవర్స్‌తో సమావేశం నిర్వహించారు. పోలీసుల నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిల పకూడదని, రోడ్డుకు ఇరువైపులా ఆటోలు నిలిచి ట్రాఫిక్‌కు అంత రాయం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. పట్టణంలోని ఆటో డ్రైవర్లు, ఆటోలు పూర్తి వివరాలు సేకరించి ప్రతి ఆటోకు నెంబర్లు కేటాయి స్తామని చెప్పారు. పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ ప్రాంతాల్లో ప్రయా ణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రమబద్ధీకరణ చేపడ తామన్నారు. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ప్రమాదాలు, దొంగత నాల నివారణకు సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామని, ఆటో డ్రైవ ర్లందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



హెల్ప్ డెస్క్ ప్రారంభం

ప్రజాపక్షం/నాంపల్లి : శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికల నేపథ్యంలో నాంపల్లి పరిధిలో అర్హులైన పట్ట భద్రులు,ఉపాధ్యాయులు సులభంగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక ఎమ్మెల్సీ ఓటరు హెల్ప్ డెస్క్ సహాయక కేంద్రాన్ని తహసీల్దార్ అంబటి ఆంజనేయులు బుధవారం ప్రారంభించారు.ఈ సంద ర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రక్రి యలో ప్రతి విద్యావంతుడి భాగస్వామ్యం కీలకమని, ఓటు హక్కు సాధన కోసం ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ దోటి వెంకన్న,రెవెన్యూ అధికా రులు బషీర్,కిరణ్, యాదయ్య,రమేష్,జీపీవోలు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు కల్పించడం పట్ల హర్షణీయం



ప్రజాపక్షం/నకిరేకల్ : ఎస్పి వర్గీకరణ ప్రకారం మాదిగ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పిం చిన ముఖ్యమంత్రికి,రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఇందుకు ప్రత్యేక చొరవ చూపిన ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను తెలంగాణ సెర్ప్ మాదిగ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాషపాక చంద్రశేఖర్, ఇతర మాదిగ ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంద ర్భంగా మాదిగ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వే షన్లు కల్పించడంలో ప్రత్యేక చొరవ చూపినందుకు వేముల వీరేశంకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలి యజేశారు.ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగ సంఘాల నాయకులు కొంపెల్లి భిక్షపతి, మందుల సైదులు,గాదె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

30 మంది బెల్ట్ షాప్ నిర్వాహకుల బైండోవర్

ప్రజాపక్షం/మునుగోడు : మండలంలోని వివిధ గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 30 మంది నిర్వాహకులను బుధవారం మునుగోడు పోలీసులు తహసీల్దార్ నేలపట్ల నరేష్ ఎదుట బైండోవర్ చేశారు.ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శోభన్ బాబు బెల్ట్ షాప్ నిర్వాహకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.మునుగోడు పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టపర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బైండో వర్ చేసిన తర్వాత మళ్లీ బెల్ట్ షాపులు నిర్వహిస్తే లక్ష రూపాయల వరకు జరిమానా విధిస్తామని తెలి పారు.పల్లెల్లో ప్రశాంత వాతావరణం ఉండాలని,బెల్ట్ షాపుల వల్ల ఉదయం నుంచే మద్యం తాగి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, మద్యానికి బానిసై కుటుంబాలు వీధిన పడాల్సిన పరిస్థితి నెలకొం దని,బెల్ట్ షాపులు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చ రించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల విలేజ్ పోలీస్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



యువతకు స్టడీ మెటిరియల్ పంపిణీ

ప్రజాపక్షం/కోదాడ: పోలీస్ ఉద్యోగాల ఆశావాహ యువతకు జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో అందిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగొ చేసుకుని ఉద్యోగాలు సాధించాలని జిల్లా కలెక్టర్ తేజ స్‌నంద్‌లాల్ పవార్, జిల్లా ఎస్పి కె.నర్సింహా సూచిం చారు. కోదాడ పట్టణంలోని కెఆర్ఆర్ కళాశాల ప్రాంగణంలో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గా లకు చెందిన 200 మంది ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యో గాల అశావాహులకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమంలో బుధవారం కలెక్టర్, ఎస్పి పాల్గొని అభ్యర్థులకు 11 పుస్తకాలతో కూడిన స్టడి మెటిరియ ల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో లక్ష్యం, గమ్యం స్పష్టంగా ఉండాలని, వాటిని చేరుకునేందుకు పక్కా ప్రణాళి కతో ముందుకు సాగాలని సూచించారు. పరీక్షల సమయానికి కనీసం మూడుసార్లు పునశ్చరణ చేసు కునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అదేశాలు, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, సూర్యాపేట, తుంగతుర్తి ఎమ్మెల్యేల సహకారంతో జిల్లా వ్యాప్తంగా 400 మంది అభ్యర్థులకు ఉచిత



శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పి కె.నర్సింహా మాట్లాడుతూ 1400 మంది అభ్యర్థులకు పరీక్ష నిర్వహించి ప్రతిభ ఆదారంగా400 మందిని ఎంపిక చేసి శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. అనం తరం కలెక్టర్, ఎస్పి సైబర్ సెక్యూరిటి అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, డిఎస్పి శ్రీనివాస రెడ్డి, తహసిల్దార్ సంతోష్, కిరణ్, మున్సిపల్ కమిష నర్ రమాదేవి, ఇన్స్‌పెక్టర్లు రామారావు, శివశంకర్ నాయక్, చరమందరాజు, రామకృష్ణారెడ్డి, ఆర్ఎస్ఐ లు సాయిరాం, సురేష్, అన్వర్, అధ్యాపకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అదనపు జూనియర్ సివిల్ జడ్జి బదిలీ

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గా పనిచేస్తున్న షేక్ అయేషా సరీన్ బదిలీ అయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. అయేషా సరీన్‌ను హుజూర్‌నగర్ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేస్తూ, ఆమె స్థానంలో సూర్యాపే టలో రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తున్న మంచాల మమతను నియమించారు. ఆగస్టు 24వ తేదీన హుజూర్‌నగర్ ప్రధాన జూనియర్ సివల్ జడ్జిగా పనిచేస్తున్న కాసరగడ్డ దీపకు సీనియర్ సివిల్ జడ్జి పదోన్నతి కల్పిస్తూ పనపర్తికి బదిలీ చేశారు. అప్పటి నుండి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి పోస్టు ఖాళీగా ఉంది. అదనపు జూనియర్ సివిల్ జడ్జి అయేషా సరీన్ కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిం చారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జిగా అయేషా సరీ న్‌ను నియమించడంతో పాటు ఆ పోస్టు భర్తీ అయి కాగా పెండింగ్ కేసులు అధిక సంఖ్యలో ఉన్న ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు వెంటనే న్యాయమూ ర్తిని నియమించిన హైకోర్టు న్యాయమూర్తులకు తెలం గాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ సాముల రాంరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారపరాజు శ్రీనివాస రావు, పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదు లు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

సొంత ఖర్చులతో మానవత్వం చాటుకున్న బాలాజీ

ప్రజాపక్షం/మేళ్లచెరువు: ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూడకుండా ఒక సామాన్య యువకుడు మండల పరిధిలోని ఎర్రగట్టు తండాకు చెందిన బాణోతు బాలాజీ అనే యువకుడు తండా నుంచి మట్టపల్లి రోడ్డు వరకు రహదారికి ఇరువైపులా దట్టంగా పెరిగిన కంపచెట్లను తనసొంత ఖర్చుతో తొలగించి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాడు. గతంలో ఈ మార్గంలో చెట్లు దారికి అడ్డంగా పెరిగి మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక రెండు, మూడు ప్రమాదాలు జరిగాయని గ్రామస్తులు తెలిపారు. రోడ్డు ప్రమాదకరంగా మారిన ప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో బానోతు బాలాజీ చొరవ తీసుకుని ముళ్లపొదలను నరికించి



రహదారిని సుగుమం చేశారు. ఈ విషయమై సదరు యువకుడిపై వివరణ కోరగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ స్ఫూర్తితోనేఈ సేవ కార్యక్రమం చేపట్టానని తెలిపారు. బాలాజీ నిస్వార్థ సేవపై తండా వాసులు హర్షం చేస్తున్నారు.

తండ్రి బాటలో తనయుడు

ప్రజాపక్షం/నకిరేకల్: పదవులు ఉన్నా..లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉండటం,ఆపదలో అండ గా నిలవడమే నిజమైన నాయకత్వానికి నిదర్శనం. కరోనా కష్టకాలంలో ఎమ్మెల్యే వేముల వీరేశం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నాయకులు, కార్యకర్తలకు అండగా నిలిచి ధైర్యం నింపారు. ఇప్పుడు అదే బాటలో తనయుడు వివుల్ అడుగులు వేస్తున్నారా అన్న చర్చ నకిరేకల్ నియోజకవర్గంలో ఆసక్తి రేపుతోంది. ఉన్నత చదువులు కొనసాగిస్తూనే తీరిక సమయాల్లో నియోజకవర్గంలో పర్యటిస్తు న్నారు. వివాహ వేడుకలు,శుభకార్యాలు,మృతుల కుటుంబాల పరామర్శలు, అనారోగ్యంతో ఉన్నవా రిని పలకరించడం,గణేశ్,దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొంటూ ప్రజలకు చేరువవుతున్నారు.ఎమ్మెల్యే ఇతర కార్యక్రమాలతో అత్యవసర సమయాల్లో అందుబాటులో లేనప్పుడు కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారు. ఇంటికి వచ్చే నాయకులు, కార్యకర్త లను ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కలిసిమెలిసి



ముచ్చటిస్తున్నారు.వారి కష్టసుఖాల్లో భాగస్వాముల వుతున్నారు.ఆయన వెంట కాంగ్రెస్ ముఖ్య నాయ కులు, కార్యకర్తలు సైతం కనిపిస్తున్నారు.రాజకీయ అరంగేట్రానికి సంకేతాలా తండ్రి రాజకీయ వారస త్వాన్ని కొనసాగించేందుకు వివుల్ అడుగులు వేస్తు న్నారా? లేక తండ్రి అందుబాటులో లేని సమయంలో పార్టీ శ్రేణులకు భరోసా కల్పిస్తున్నారా అన్న చర్చ ప్రజల్లో వినిపిస్తోంది. ఏదేమైనా..తండ్రి చూపిన బాటలో తనయుడు ప్రజల మధ్య సాగిస్తున్న పర్యట నలు,కార్యకర్తలతో పెంచుకుంటున్న అనుబంధం నకి రేకల్ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారాయి. వివుల్ భవిష్యత్ అడుగులు ఎటువైపు అన్నది వేచి చూడాలి.

కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎన్‌సిసి యూనిట్ మంజూరు

ప్రజాపక్షం/కోదాడ: కోదాడ పట్టణంలోని కెఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలకు 202627 విద్యా సంవత్సరానికి ఎన్ సిసి యూనిట్ మంజూరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ హదసరాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ 31(టి) బెటాలి యన్ పరిధిలో ఈ యూనిట్ పనిచేస్తుందని మొత్తం 104 మంది విద్యార్థులకు అవకాశం ఉండగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో 34 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఇందులో విద్యార్థినులకు 33శాతం రిజర్వేషన్ ఉంటుందన్నారు. ఈనెల 7వ తేదీ శనివారం ఎంపిక ప్రక్రియలో భాగంగా 1.2 కిలోమీటర్ల పరుగు పందెం, ఇతర శారీరక దారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అబ్బాయిలకు 5అడుగుల 6 అంగుళాలు, అమ్మాయిలకు 5 అడుగుల 3 అంగుళాల ఎత్తు తప్ప నిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియను నల్లగొండ బెటాలియన్ కమాండెంట్ ఎన్‌సిసి కేరిటేకర్ టి.రాజు నిర్వహిస్తా రని సూచించారు.

క్రైస్తవులకు చట్టపరమైన రక్షణ కల్పించాలి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : మత ప్రచారం చేస్తున్నారనే నెపంతో ఇద్దరు మహిళలపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుని, క్రైస్తవు లకు చట్టపరమైన రక్షణ కల్పించాలని యూడీసీఎఫ్ అధ్యక్షుడు డిఐ శాంసన్,ప్రధాన కార్యదర్శి దేవిడ్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని గడియారం సెంటర్ చర్చిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీ వల హైదరాబాద్‌లోని బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో ఇద్దరు క్రైస్తవ మహిళలపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని, ఘటనకు బాధ్యులైన దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 25,26 మత స్వేచ్ఛను కల్పించాయని,కానీ కొందరు అల్లరి మూకలు రాష్ట్రంలో శాంతిభ ద్రతలకు విఘాతం కలిగిస్తూ దాడులకు పాల్పడుతున్నారని ఆరో పించారు. ఈ సమావేశంలో యూడీసీఎఫ్ నియోజకవర్గ పాస్టర్ ఫలోషిప్ అధ్యక్షుడు దుబ్బా డేవిడ్ రాజ్,హాలియా మండల అధ్య క్షుడు ఏపీ ప్రభాకర్,చంద్రపాల్,అజర్యా నాయక్ పాల్గొన్నారు.

నిరాశ నిస్పృహలకు లోను కావొద్దు



ప్రజాపక్షం/నకిరేకల్ : విద్యార్థులు ఎలాంటి విపత్కర పరిస్థితు ల్లోనూ నిరాశ నిస్పృహలకు లోను కావొద్దని,సానుకూల దృక్ప థంతో,జీవితం పట్ల విశ్వాసంతో ముందుకు సాగాలని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ప్రధానాచార్యులు ప్రొఫసర్ బెల్లి యాదయ్య అన్నారు.ఈ రోజు కెరీర్ గైడెన్స్ ప్లేస్‌మెంట్ సెల్ విభా గాలు నిర్వహించిన జాతీయ ఒత్తిడి అవగాహన దినోత్సవం కార్య క్రమానికి అధ్యక్షత వహించి ఆయన మాట్లాడారు. విద్యార్థులు జాగ్రఫీ (ప్రాంతం), సామాజిక వర్గం, జెండర్ (లింగం), భౌతిక రూపం, విద్యాస్థాయి ఇత్యాది విషయాల వల్ల ఒత్తిడికి లోనవడం సహజమని.. అయితే ప్రణాళికతో కష్టపడి చదివితే మంచి ఉద్యో గం, గుర్తింపు, హోదా తప్పక లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ శ్రీనివాసాచారి,నాగు,ప్రవీణ్ రెడ్డి,శ్రీనివాస్,హరిత,మధుసూ దన్ రెడ్డి, డాక్టర్ శంకర్,నర్సింహాచారి పాల్గొన్నారు.

విత్తనాల పంపిణీ

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; మండల పరిధిలోని రైతులకు బుధ వారం ఎఫ్‌పివో సంస్థ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి జానకి రాములు వేరుశనగ విత్తనాలను పంపిణి చేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ఎలోనినో ప్రభావం దృష్ట్యా రైతులు ఈ యాసంగి సిజన్‌లో వరి సాగు చేయవద్దని అన్నారు. పంటల మార్పిడి విధానాన్ని అవలంభించాలని రైతులకు సూచించారు. ఆరుతడి పంటలపై రైతులు దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో ఏఈవో తులసి, ఎఫ్‌పివో సంస్థ ప్రతినిధులు, రైతులు తది తరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి అండ

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: పట్టణంలోని 15వ వార్డులో ఇటీవల మృతి చెందిన కుడితొట్టి అబ్రహం కుటుంబాన్ని బిజేపి రాష్ట్ర నాయకుడు, ఎన్‌ఆర్‌ఐ సెల్ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పరామర్శించారు. మృతుని కుటుంబ పరిస్థితిని తెలుసుకుని అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బుధవారం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకుడు కొండ హరిష్‌గౌడ్, రాళ్లబండి రామారావు, మేళ్లచెరువు లక్ష్మణ్, పైడిమర్రి విజయ్, బల్వంత్ సింగ్ పాల్గొన్నారు.

బొడ్రాయికి ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/చిట్యాల: నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో ఇటీవల కాలంలో సంభవిస్తున్న మరణాలు తొలగిపోవాలని కాంక్షిస్తూ బుధవారం రోజున స్థానిక బిఆర్ఎస్ నాయకులు బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరుస మరణాలు పట్టణ ప్రజల్లో ఆందోళన నెలకొన్న పేపథ్యంలో పట్టణానికి ఎలాంటి అరిష్టాలు, ఆపదలు ఎదురుకాకుండా ఉండాలని, ప్రజలకు సుఖశాంతులు కలగాలని కోరుతూ పూజా కార్యక్రమాలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మాజీ జడ్‌పిటిసి సభ్యులు శేపూరి రవిందర్, మున్సిపాలిటి మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, నాయకులు మెండె సైదులు, బొబ్బల శివశంకర్‌రెడ్డి, జిట్ట బొందయ్య, ఆగు అశోక్, దయ్యాల శ్రీకాంత్, రుద్రవరం యాదయ్య పాల్గొన్నారు.

మహిళల భద్రత కోసం పోలీస్ అక్క

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : పోలీస్ అక్క కార్యక్రమం ద్వారా విద్యార్థిని, విద్యార్థులకు, మహిళల భద్రత, సహాయ సేవలు అందిస్తున్నట్లు షీ టీం ఎస్ఐ నీలిమ తెలిపారు. పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని కాకతీయ హైస్కూల్‌లో షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మహిళల భద్రత, బాలికల రక్షణ, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్స్ పనితీరు, మహిళలు ఎదుర్కొంటున్న వేధింపులపై ఎలా ఫిర్యాదు చేయాలి, ఆపద సమయంలో పోలీసులు సహాయం ఎలా పొందాలనే విషయాలను వివరించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 ద్వారా పోలీస్ సహాయం పొందవచ్చని వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ గాలి రమేష్, షీ టీం హెడ్‌కానిస్టేబుల్స్ యాదగిరి, కవిత, మానవ అక్రమ రవాణా ప్రోగ్రాం హెడ్ కానిస్టేబుల్ విద్యాసాగర్ రావు, సైబర్ వారియర్స్ కానిస్టేబుల్ సైదులు, హరిబాబు, నాగయ్య, పోలీస్ కళాబృందం ఇంచార్జి కానిస్టేబుల్ యల్లయ్య పాల్గొన్నారు.



అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/నేరేడుగొమ్ము; నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తాత్కాలిక ప్రాతిపదికన అతిథి ప్రత్యేక అవసరాల విద్యాభోదకులు (సిడబ్ల్యూఎస్ఎన్‌చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026 నవంబర్ నుండి మార్చి 2027 వరకు ఐదు నెలల పాటు తాత్కాలికంగా విధులు నిర్వహించేందుకు నెలకు రూ. 16,500 గౌరవ వేతనం చెల్లించనున్నట్లు, డిగ్రితో పాటు ప్రత్యేక విద్యలో బీఈడి, జనరల్ బీఈడితో పాటు ప్రత్యేక విద్యలో పీజీ ప్రొఫెషనల్ లేదా డిప్లొమా చేసిన వారు అర్హులని తెలిపారు. మానసిక వైకల్యం, బహుళ వైకల్యం, చలన వైకల్యం, మస్తిష్క పక్షవాతం, దృష్టిలోపం, వినికిడి లోపం వంటి విభాగాల్లో ప్రత్యేక శిక్షణ అర్హతలు కలిగిన అభ్యర్థులు కూడా అర్హులని తెలిపారు. ఆసక్తి గల అర్హత కలిగిన అభ్యర్థులు నేరేడుగొమ్ము ఆదర్శ పాఠశాల అండ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు స్వయంగా దరఖాస్తు సమర్పించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు ఎస్ఎస్సి, ఆర్‌సిఐ రిజిస్ట్రేషన్, స్థానికత నివాస ధ్రువపత్రాలు, ఇతర ధ్రువ పత్రాల జిరాక్స్ ప్రతులను జత చేసి నవంబర్ 05వ తేది సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. నియామకానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటి అభ్యర్థుల ధ్రువపత్రాలు, ఆర్‌సిఐ రిజిస్ట్రేషన్‌ను పరిశీలించి అనంతరం అర్హులైన వారిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

మండల స్థాయి సమీక్షా సమావేశం

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ఎస్. శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ గత సమావేశంలో చేసిన తీర్మానాలు అమలుపై ఆయా శాఖల అధికారుల పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశానికి ముందే నివేదికలు అందజేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తక్కువ నీటితో పండించే పంటలపై అవగాహన కల్పించాలని, నీటి వృధాను అరికట్టాలని, విద్యుత్ అధికారులు కూడా రైతులకు విద్యుత్ ఆదాపై అవగాహన



చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడుతూ సర్పంచులు రాజకీయాలకు అతీతంగా అధికారుల సూచనలు,సలహాలల మేరకు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో మోత్కూర్ మార్కెట్ కమిటి చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, ఎంపిడివో చంధీరాణి, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కోట మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

ప్రజాపక్షం/నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలోని శ్రీ కోట మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం(కోట బురుజు) ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళ వాయిద్యాలతో మైసమ్మ తల్లిని తీసుకువచ్చి వేద బ్రాహ్మణులు శాస్త్రోక్తంగా పుణ్యాహవాచనం, అంకురార్పణ ,నవగ్రహారాధన, ధాన్యాధివాసము,జలాధివాసం,పుష్పాదివాసము,పంచామృత అభిషేకాలు ఘనంగా నిర్వహించడం జరిగింది గ్రామంలో పురవీధుల గుండా ఉత్సవ మూర్తిని భక్తులందరూ తీసుకురాగా జల బిందెలతో జలాభిషేకం చేశారు.నేడు ఉదయం కోట మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట జరుగుతుందనీ



నిర్వాహకులు పాసుగంటి సమీరజా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దిగోజు లతా వెంకటాచారి,ఉప సర్పంచ్ ఓర్సు మంజుల శ్రీను,ఈశాన్ అవ్వుక్త్ రెడ్డి,పాసుగంటి సమీరజా,నర్సింగ్ వెంకటేశం,నర్సింగ్ సోమేశ్వర్,కందిమల్ల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వ్యాప్తంగా మానవ సేవే మాధవ సేవ అనే నినాధంతో ముందుకు వెళుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి నేనున్నానంటూ మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ ముందుకు వస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం మండల పరిధిలోని గంగాపురం గ్రామానికి చెందిన అల్వాల బిక్షమయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎల్లయ్య, పుల్లయ్య, నర్సింహా, జగతి, వెంకన్న, రాజు, నర్సింహా, ప్రవీణ్, పరశురాములు, గ్రామ పెద్దలు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సత్యనారాయణకు నివాళులు

ప్రజాపక్షం/మునగాల: మండల బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగుల సత్యనారాయణ మంగళవారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ బుధవారం ఆయన మృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరమార్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, సీనియర్ నాయకులు కోలా ఉపేందర్‌రావు, మాజీ సర్పంచ్ కొప్పుల వీరమ్మ, నాయకులు వేనేపల్లి రమేష్‌బాబు, ఎస్‌కె రంజాన్, మొలుగూరి నాగరాజు పాల్గొన్నారు.





రాష్ట్ర స్థాయి కబడ్డి పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థులు

ప్రజాపక్షం/నేరేడుగొమ్ము; నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై పాఠశాలకు, నల్గొండ జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. నల్గొండలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన కబడ్డీ ఎంపిక పోటీల్లో అండర్19 విభాగంలో ప్రతిభ కనబరిచిన బాలుర విభాగం నుండి ఎన్. అఖిల్, బాలికల విభాగం నుండి కే. చందన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ కోటేష్, పిటి శ్రీనునాయక్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఆదర్శ పాఠశాలకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోటేష్, పిటి శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తార్ గ్యాంగ్ సంచారం

ప్రజాపక్షం/నకిరేకల్: మిర్యాలగూడ ప్రాంతంలో మధ్యప్రదేశ్‌కు చెందిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా తార్ గ్యాంగ్ సంచరిస్తున్నట్లు సమాచారం అందిన నేపథ్యంలో, ఇతర ప్రాంతాల్లోనూ ఈ ముఠా సంచరించే అవకాశం ఉన్నందున నకిరేకల్ పట్టణ,మండల ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని నకిరేకల్ పట్టణ సీఐ వై.హరిబాబు సూచించారు.ఊరికి వెళ్లినా, ఇతర పనులపై బయటకు వెళ్లినా ఇళ్లకు బలమైన తాళాలు వేయాలని కోరారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు లేదా డయల్ 112కు సమాచారం అందించాలని సీఐ హరిబాబు కోరారు.

సామూహిక సీమంతాలు



ప్రజాపక్షం/నకిరేకల్: వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో 104 మంది గర్భిణులకు సామూహిక సీమంతాల వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు పసుపు, కుంకుమ,చీరలు,పండ్లు అందజేసి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, చెరువు గట్టు దేవాలయ కమిటీ సభ్యులు వీరెల్లి రఘునాథ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు లింగాల వెంకన్న శ్రీనివాస్,వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు సిద్ధా వెంకట సూర్య ప్రకాశరావు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాపక్షం/చండూరు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1976 సంవత్సరం పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం ఆందోళ్ మైసమ్మ దేవాలయ ఆవరణలో ఘనంగా జరిగింది.సుమారు 49 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న మిత్రులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పాఠశాలలో చదువుకున్న తమ అనుభవాలను, అప్పటి ఉపాధ్యాయులతో తమ అనుబంధాన్ని ఒక్కొక్కరు పంచుకున్నారు.ఈ సమ్మేళనానికి ప్రముఖ కవి,రచయిత పున్నమి అంజయ్య, వనమాల శేఖర్,సీహెచ్ బాల్ రెడ్డి,గుంటి రామలింగం,కొండూరు వెంకన్న తదితరులు నిర్వాహకులుగా వ్యవహరించారు.36 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని తమ స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు.





ప్రజలు ఎల్ నినో పట్ల చైతన్యం కావాలి

ప్రజాపక్షం/అడ్డగూడూరు: ఎల్ నినో పై ప్రజలను, రైతులను చైతన్యం చేయాలని ఎమ్మెల్యే మందుల సామేలు అధికారులను ఆదేశించారు. మండలంలోని కోటమర్తి గ్రామంలో బుధవారం కరెంటు సబ్‌స్టేషన్ పనులను పరిశీలించి, మహిళా శక్తి భవనం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన ఏర్పడనున్న కరువు కాలంలో కరెంటు, నీళ్ళు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని రైతులు గమనించి ఆరుతడి పంటలు వేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టి అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, ఇటికాల చిరంజీవి, బెల్లి గిరి, శీల వెంకన్న, బొమ్మగాని లక్ష్మయ్య, పాశం సత్యనారాయణ, సర్పంచ్ పాశం విష్ణువర్ధన్ రావు, వార్డు సభ్యులు, మహిళలు, అధికారులు, పలుగ్రామాల సర్పంచ్‌లు కోటమర్తి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రూ.50 వేల ఆర్థిక సాయం



ప్రజాపక్షం/ భూదాన్ పోచంపల్లి: రాజకీయ తగాదాలతో తీవ్ర గాయాలై హైదరాబాద్ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఐసియూలో చికిత్స తీసుకుంటున్న మార్కెండేయ నగర్ వాసి జోగు శ్రీనివాసును బుధవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిసి పరామర్శించి మెడికల్ రిపోర్ట్‌ను పరిశీలించిబాధితుడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని డాక్టర్‌ని అడిగి తెలుసుకున్నారు.రూ.50వేల ఆర్థిక సాయం అందించి మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేల ప్రయత్నం చేయాలని డాక్టర్లను ఆయన కోరారు.పోచంపల్లి అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్ ఆత్మ కమిటి చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి రుద్ర చంద్రప్రకాష్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

ఏనుగుల సత్యనారాయణ మృతి బాధాకరం

ప్రజాపక్షం/మునగాల: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగుల సత్యనారాయణ మృతి బాధకరమని టిపిసిసి డెలిగెట్ చింతకుంట్ల లక్ష్మినారాయణరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు కోరారు. బుధవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగుల సత్యనారాయణ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వారు మృతదేహానికి పార్టీ జెండాను కప్పి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామార్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల వెంకట్, ఓరుగంటి రవి, పోటు అశోక్, కాలె సామేలు పాల్గొన్నారు.



ప్రజాప్రభుత్వంలో పేద ప్రజలకు న్యాయం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటిలోని 45వ వార్డు విద్యానగర్‌లో రూ.5లక్షల వ్యయంతో నిర్మాణం చేయనున్న సిసి రోడ్డు నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. సూర్యాపేట మున్సిపాలిటి పరిధిలో రెండు విడతలలో 1000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం పట్ల పట్టణంలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు గాని తర్వాత పార్టీలకు సంబంధం లేకుండా అభివృద్ధి చేస్తామని తెలిపారు. సూర్యాపేట పట్టణంలో దాదాపు 3500 మంది పెన్షన్లకు దరఖాస్తు చేసుకున్నారని వారిలో అర్హులైన అందరికి పెన్షన్ ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫిఉల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, అంగిరేకుల నాగార్జున, నాయకులు సవరాల సత్యనారాయణ, నరేంద్రుని హరీష్, వెంపటి మనోహర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌టిసి కార్మికులపై ప్రయాణికుల దాడులను అరికట్టాలి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ఆర్‌టిసి కార్మికులపై ప్రయాణికుల దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని, విధి నిర్వహణలో మహిళా ఉద్యోగులకు పూర్తి భద్రత కల్పించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, తెలంగాణ ఆర్‌టిసి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు బత్తుల సుధాకర్, సుంకరి శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. మణుగూరు డిపో కండక్టర్ ప్రవళిక మృతికి నిరసనగా ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట ఆర్‌టిసి డిపో ఎదుట కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు భాస్కర్, ఏర్పుల వెంకన్న, యల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, లచ్చయ్య, సేవ్యా, రమేష్ పాల్గొన్నారు.

తీర్థయాత్రలకు భారత్ గౌరవ్ ప్రత్యేక రైళ్లు



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : తీర్థ యాత్రలు చేయాలనుకునే భక్తులు, పర్యాటకుల కోసం భారత రైల్వే శాఖ ఆధ్వర్యంలోని ఐఆర్‌సిటిసి ప్రత్యేక పర్యాటక ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఐఆర్‌సిటిసి టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పివి వెంకటేష్ తెలిపారు.నల్లగొండ రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ భారత్ గౌరవ్ టూరిస్ట్ రైళ్ల ద్వారా తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం హైదరాబాద్ నుంచి నాలుగు ప్రత్యేక ఆధ్యాత్మిక యాత్రలను నిర్వహించనుంది.నవంబర్ 10 నుంచి డిసెంబర్ 27వ తేదీ వరకు ఈ యాత్రలు కొనసాగనున్నాయి.వీటితోపాటు శీతాకాలాన్ని పురస్కరించుకుని దేశీయ, అంతర్జాతీయ విమాన పర్యాటక ప్యాకేజీలను కూడా ప్రకటించిందన్నారు.నాలుగు ప్రత్యేక రైలు యాత్రలు సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర నవంబర్ 10 నుంచి 20వ తేదీ వరకు ఈ యాత్ర కొనసాగుతుంది.ఉజ్జయినిలో మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, ద్వారకలో నాగేశ్వర్,సోమనాథ్, పూణేలో భీమశంకర్, నాసిక్‌లో త్రయంబకేశ్వర్, ఛత్రపతి శంభాజీనగర్‌లో ఘృష్ణేశ్వర్ జ్యోతిర్లింగాలను దర్శించుకునే అవకాశం కల్పించారు.ఈ రైలు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, ముద్ఖేడ్, నాందేడ్, పూర్ణ మీదుగా ప్రయాణిస్తుందన్నారు.దివ్య దక్షిణ యాత్ర జ్యోతిర్లింగంతో,అయోకాశీద్వైద్యనాథ్ ధామ్ దర్శన యాత్ర,సప్త జ్యోతిర్లింగ దర్శన యా త్ర కొనసాగుతుందని తెలిపారు. ఈసమావేశం లో మానిటర్లు ప్రశాంత్,జయంత్‌లు ఉన్నారు.

లక్ష్మణ్‌గౌడ్ మృతికి కొవ్వొత్తులతో నివాళి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమకారుడు, జనగామ జిల్లా బచ్చన పేట మండలం కొన్నే గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ లక్ష్మణ్‌గౌడ్ అప్పుల బాధతో మృతి చెందడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. స్థానిక సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారులను గత ప్రభుత్వం సరిగ్గా గుర్తించకపోవడం వల్లే నేడు ఉద్యమకారులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు దశరథ నాయక్, బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారుడు డైమండ్ చిన్న, బీసీ జేఏసీ కో కన్వీనర్ దాశరాజు జయరాజు, సామాజికవేత్త తెలంగాణ ఉద్యమకారుడు ఎండి మహిమూద్, బీసీ విద్యార్థి సంఘం పట్టణ కార్యదర్శి నక్క నాగరాజు,సత్యనారాయణ పాల్గొన్నారు.



ముగిసిన రాష్ట్రీయ ఏక్తా దివస్-2026 వేడుకలు

జిల్లా బృందాన్ని అభినందించిన కలెక్టర్,ఎస్‌పి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :గుజరాత్‌లో జరిగిన రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకల్లో విజయవంతంగా పాల్గొని తిరిగి వచ్చిన జిల్లా బృందాన్ని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ నోడల్ ఆఫీసర్ మహమ్మద్ అక్బర్ అలీ మాట్లాడుతూ జిల్లా నుంచి కలెక్టర్,ఎస్‌పి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేల సూచనల మేరకు వివిధ రంగాల నుంచి 15 మందిని ఎంపిక చేసి గుజరాత్‌కు తీసుకెళ్లినట్లు తెలిపారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా నిర్వహించిన రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్‌లో పాల్గొని,దేశం నలుమూలల నుంచి వచ్చిన సాంస్కృతిక శకటాలను వీక్షించామని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వీక్షించడంతో పాటు స్టాచ్యూ ఆఫ్ యూనిటీని సందర్శించామని తెలిపారు.నోడల్ ఆఫీసర్ మహమ్మద్ అక్బర్ అలీ,అసిస్టెంట్ ప్రొఫసర్ కోటయ్య,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆవుల మాధవి, చిన్నకపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ ఉన్నారు.

నవకలశ పంచామృత అభిషేకం

ప్రజాపక్షం/యాదాద్రిభువనగిరి: స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో బుధవారంరోజు పుబ్బ నక్షత్రం పురస్కరించుకొని శ్రీ ఆండాళ్ అమ్మవారికి నవకలశ పంచామృత అభిషేకాన్ని అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు. అదేవిదంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో, స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చనఅత్యతంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని భక్తి పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

దుర్మార్గులను అరెస్టు చేయాలి



ప్రజాపక్షం/నూర్యాపేట టౌన్ : హైదరాబాద్ అల్మాస్‌గూడలో ఇటీవల క్రైస్తవ యువతులపై దాడి చేసిన దుర్మార్గులను వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ బొమ్మ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్లలను కొట్టి, బూతులు తిట్టి మహిళల పట్ల అమానుషంగా, దురుసుగా, క్రూరంగా ప్రవర్తించిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజక వర్గ అధ్యక్షులు రెవ. డా.జలగం జేమ్స్, పట్టణ ప్రధాన కార్యదర్శి ధరవత్ లాకు నాయక్, పాస్టర్లు జాటోత్ డేవిడ్ నాయక్, పంది మార్క్, వి. పిలిఫ్, టి. కిరణ్ బాబు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/మర్రిగూడ : మర్రిగూడ,నాంపల్లి,చింతపల్లి మండలాల్లో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అంతర్రాష్ట్ర ముఠా సంచరిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ నివేదికలు వచ్చాయని,ప్రజలు జాగ్రత్తగా ఉండాలని నాంపల్లి సీఐ దూది రాజు బుధవారం సూచించారు. దీపావళి పండుగ సందర్భంగా ఊరికి వెళ్లినా, ఇతర పనులపై బయటకు వెళ్లినా ఇళ్లకు బలమైన తాళాలు వేయాలని కోరారు. ఎక్కడికైనా వెళ్లాల్సి వస్తే చుట్టుపక్కల వారికి సమాచారం ఇచ్చి ఇంటిపై నిఘా ఉంచేలా చూడాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు లేదా డయల్ 112కు సమాచారం అందించాలని కోరారు.



నష్టం వివరాల సేకరణను వేగవంతం చేయాలి

**ప్రజాపక్షం/చివ్వెంల ఃఃః

రూరల్‌కు తక్కువ... అర్బన్‌కు ఎక్కువ

సమస్యల వలయంలో చిట్యాల మున్సిపాలిటీ

డంపింగ్ యార్డుకు స్థలం కరువు.. కంపచెట్ల మధ్య మున్సిపల్ పార్క్.. అసంపూర్తిగా సమీకృత మార్కెట్





ప్రజాపక్షం/చిట్యాలఃి 2018 ఆగష్టు 2న మున్సిపాలిటిగా ఏర్పాటైన చిట్యాల పట్టణం అభివృద్ధిలో ఆశించిన స్థాయికి చేరుకోలేకపోతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపాలిటీగా ఏర్పడిన సమయంలో పట్టణ ప్రజలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలపై ఆశలు పెట్టుకున్నప్పటికీ, నేటికి కొన్ని మౌళిక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. రూరల్‌కు ((గ్రామీణ ప్రాంతానికి) తక్కువ, అర్బన్ కు (పట్టణ ప్రాంతానికి) ఎక్కువ అన్న చందంగా చిట్యాల పరిస్థితి తయారైంది. పట్టణంలో రోజు రోజుకు జనాభా, వ్యాపార కార్యకలాపాలు పెరుగుతున్నా అందుకు అనుగుణంగా మౌళిక సదుపాయాలు మాత్రం అందుబాటులోకి రావడం లేదు. ముఖ్యంగా డంపింగ్ యార్డు, మున్సిపల్ పార్కు, సమీకృత కూరగాయలు, మాంసం మార్కెట్ నిర్మాణాలు అసంపూర్తిగా ఉండటం పట్టణ అభివృద్ధిపై ప్రశ్నలు తలెత్తుతోంది.

డంపింగ్ యార్డుకు స్థలం కరువు.. ప్రజలకు పొగ కష్టాలు!

చిట్యాల మున్సిపాలిటి పరిధిలో సేకరించిన చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిల్వ చేసి, నిర్వహించేందుకు సరైన డంపింగ్ యార్డు లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. గతంలో హైదరాబాద్ రహదారిలో రైల్వే ట్రాక్ సమీపంలోని పోతురాజు కుంటలో చెత్తను డంపింగ్ చేసేవారు. అక్కడ స్థలం సరిపోకపోవడంతో ప్రస్తుతం శివనేనిగూడెం రోడ్డులోని స్థలంలో తాత్కాలికంగా చెత్తను వేయడానికి మున్సిపాలిటి వారు ఉపయోగిస్తున్నారు. ఈ ప్రాంతంలో చెత్తను తగలబెట్టడం వల్ల వెలువడే దట్టమైన పొగతో సమీప ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు డంపింగ్ యార్డు ఏర్పాట్లను వ్యతిరేకిస్తూ స్థానికుల నుంచి అభ్యంతాలు వ్యక్తమవుతున్నాయి. పట్టణానికి శాశ్వత డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడంలో అధికారులు ఇప్పటికీ స్పష్టమైన పరిష్కారం చూపలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

కంపచెట్ల మధ్య మున్సిపల్ పార్క్.. ప్రజలకు అందని ఆహ్లాదం!

పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, ఉదయం, సాయంత్రం నడకకు అనువైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో వేణుగోపాల స్వామి వెంచర్‌లో మున్సిపల్ పార్క్ నిర్మాణానికి గత ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. అప్పటి మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా పనులకు శంఖుస్థాపన చేసి నిర్మాణాలు ప్రారంభించారు. అయితే కాంట్రాక్టర్‌కు నిధుల విడుదలలో జాప్యం కారణంగా పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ప్రస్తుతం పార్క్ నిర్మాణానికి కేటాయించిన స్థలం కంపచెట్లు, పిచ్చి మొక్కలతో నిండిపోయి నిరుపయోగంగా మారింది. పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగపడాల్సిన పార్క్ ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉండటంతో ఎప్పుడు పూర్తవుతుంది? ఎప్పుడు ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

నిధులు లేక అసంపూర్తిగా సమీకృత మార్కెట్!

చిట్యాల కూరగాయల మార్కెట్‌కు గతం నుంచే ప్రత్యేక గుర్తింపు ఉంది. పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా కూరగాయల కొనుగోళ్ల కోసం ఇక్కడికి వస్తుంటారు. గతంలో రహదారులపైనే కూరగాయల వ్యాపారులు విక్రయాలు కొనసాగించడంతో ట్రాఫిక్ సమస్యలు, వ్యాపారులు, కొనుగోలుదారులకు ఇబ్బందులు ఎదురయ్యేవి. అదే విధంగా మాంసం దుకాణాలు కూడా



వేర్వేరు ప్రాంతాల్లో కొనసాగేవి. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం స్థానిక వ్యవసాయ మార్కెట్ స్థలంలో రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో సమీకృత కూరగాయలు, మాంసం మార్కెట్ నిర్మాణానికి 2022లో శ్రీకారం చుట్టారు. నిధుల లేమితో మార్కెట్ నిర్మాణం స్లాబ్ స్థాయి వరకు పూర్తి కాబడి నిలిచిపోయింది. సంవత్సరాలు గడుస్తున్నా మార్కెట్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రజల అశలు నెరవేరడం లేదు. ప్రస్తుత ప్రభుత్వం, సంబంధిత మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం చూపాలని, మున్సిపల్ పార్క్, సమీకృత మార్కెట్‌లను పూర్తి చేయించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

అన్నింటికి త్వరలోనే పరిష్కారంఃి మున్సిపల్ చైర్మన్ పందిరి గీత



అసంపూర్తిగా ఉన్న పనులన్నీ స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం, తమ పాలక వర్గం దృష్టిలో ఉన్నాయని, వాటిని త్వరలోనే పరిష్కరిస్తాం. డంపింగ్ యార్డుకు రెండు ప్రాంతాలలో స్థలాన్ని చూడటం జరిగిందని, జిల్లా స్థాయిలో పరిశీలనలో ఉంది. అక్కడి నుండి ఉత్తర్వులు రాగానే డంపింగ్ యార్డును ప్రస్తుత స్థలం నుండి తరలిస్తాం. ఇక మున్సిపల్ పార్క్, సమీకృత మార్కెట్‌లకు కావల్సిన నిధులను శాసనసభ్యులు విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు. నిధులు రాగానే వాటిని కూడా చేయిస్తాం. ప్రజలకు మంచి పాలన అందించడానికి తమ పాలక వర్గం ముందుంటుంది.

అర్హులైన రైతులందరికీ పంట రుణాలు



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : మహా జనసభలో లేవనెత్తిన సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరించి అర్హులైన రైతులందరికీ పంట రుణాలు అందజేస్తామని డీసీసీబీ జిల్లా సహకార అధికారి టి.మమత పేర్కొన్నారు.బుధవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ 105వ వార్షిక మహాజన సభ సమావేశాన్ని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బ్యాంకు పరిపాలన, ఆర్థిక లావాదేవీలు, వార్షిక నివేదిక తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. గత మహాజన సభలో ఆమోదించిన తీర్మానాలను ధృవీకరించడంతో పాటు మార్చి 31న ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 105వ వార్షిక నివేదికను ఆమోదించారు.అలాగే స్టాట్యూటరీ ఆడిటర్, చార్టర్డ్ అకౌంటెంట్ జారీ చేసిన ఆడిట్ సర్టిఫికెట్, జమా ఖర్చుల పట్టిక,ఆస్తులుఅప్పుల పట్టిక,లాభనష్టాల ఖాతాలను ఆమోదించారు. ఈ సందర్భంగా టి. మమత మాట్లాడుతూ 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్,ఖర్చుల వివరాలను పరిశీలించామని,బడ్జెట్‌ను మించి జరిగిన ఖర్చులకు ఆమోదం తెలపడం వంటి అంశాలను పరిశీలించామన్నారు.బ్యాంకు ఆర్జించిన లాభాలను బైలాస్ నిబంధన నంబర్ 19 ప్రకారం పంపిణీ చేసి ఆమోదించడంతో పాటు పీఐసీ అనుమతితో ప్రవేశపెట్టిన ఇతర అంశాలను కూడా పరిశీలించామని తెలిపారుసంఘాల చైర్మన్లు లేవనెత్తిన పంట రుణాల పంపిణీ,వసూలు,డివిడెండ్ అంశాలన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి రావులపాటి శంకర్ రావు, నాబార్డ్ డీడీఎం ఎం. వినయ్ కుమార్, టీజీసీఏబీ డీజీఎం బి.బాలు,నల్లగొండ,సూర్యాపేట, యాదాద్రిభువనగిరి జిల్లాల సంఘాల చైర్మన్లు,జీఎం నర్మదా,జేఆర్ఓఎస్డీ మైఖేల్ బోను,పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ఆరోపణలు మానుకోవాలి



ప్రజాపక్షం/హాలియా: తప్పుడు ఆరోపణలు చేసే ముందు నిజా నిజాలు తెలుసుకొని చేయటం మంచిదని హాళ్య మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రా రెడ్డి బిఆర్ఎస్ నాయకులకు సూచించారు.రెండు రోజుల క్రితం హాలియా మున్సిపాలిటీలోని నాలుగో వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ వార్డుకు నిధుల మంజూరులో వివక్ష చూపిస్తున్నారంటూ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ చేసిన అసత్య ఆరోపణల పై కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు తీవ్రస్థాయిలో స్పందించి బుధవారం హాలియాలో నిరసన ర్యాలీ చేపట్టారు.ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ గతంలో వారి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల పై ఎంత వివక్ష చూపారో అందరికీ తెలిసిందేనన్నారు.కానీ తామా అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వార్డుల ప్రజలు తమకు సమానమేనని దృష్టితో చూసి నాలుగో వార్డ్ అభివృద్ధికి కావలసిన అన్ని పనులు చేపడుతున్నట్లు చెప్పారు.గత 12వ వార్డు ప్రస్తుత నాలుగో వార్డులో 50కు పైగా ఇందిరమ్మ ఇండ్లను ఎంపీ రఘువీర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి లు కలిసి చొరవ తీసుకుని మంజూరు చేయించిన సంగతి మాజీ ఎమ్మెల్యే గుర్తుంచుకోవాలని సూచించారు.ఈ మున్సిపాలిటీలో తాము అధికారం చేపట్టిన తర్వాత వారు చెబుతున్న నాలుగో వార్డులు ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాము తెలుసుకోవాలంటే బహిరంగ చర్చకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్,యాదవ్ మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్,తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు మాజీ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ, చిట్టిపోలు శ్రీదేవి,బొంగరాల యేసు రాజు, గౌహర్ జబీన్,చెరుపల్లి ముత్యాలు,పిల్లి చంద్రకళ, దేపావత్ ప్రసాద్ నాయక్, ఎడవల్లి మేరీ, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.